వివాహానికి హాజరైన ఎంపి పుట్టా

ఏలూరు, నవంబర్ 29 (తెలుగుప్రభ):పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. టి.నరసాపురం మండలం వీరభద్ర వరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, సుజాత దంపతుల కుమారుడు సాయి వినయ్ వివాహము, పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం జట్ల పాలెం గ్రామానికి చెందిన కట్టుబోయిన కృష్ణమోహన్, కృష్ణకుమారి దంపతుల కుమార్తె భాగ్యశ్రీ తో గురువారం రాత్రి వీరభద్రవరం గ్రామంలో వైభవంగా జరిగింది. ఈ వివాహానికి హాజరైన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి, మహేష్ అన్న పెళ్లికానుక బహుమతులను అందజేశారు.

లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా జరగాలి

పెదవేగి, నవంబర్ 29 (తెలుగుప్రభ): రాష్ట్రంలోని పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో, పేదలకు రావాల్సిన ఇంటి బిల్లులు చెల్లింపులు జరగక ఎంతోమంది పేదలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారని, మరోవైపు అనర్హులను లబ్ధిదారులుగా చూపించి పేదలకు చెందాల్సిన ప్రభుత్వ సొమ్మును వైసీపీ నాయకులు దోచుకున్నారని, అయితే కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి పేదల సొంతింటి కలం సహకారం చేయడానికి కృషి చేస్తుందని, తాజాగా జరుగుతున్న పేదల సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో విమర్శలకు తావు లేకుండా, ఎలాంటి వత్తిడిలకు, ప్రలోభాలకు గురి కాకుండా అత్యంత పారదర్శకంగా అర్హుల జాబితా నివేదికను సిద్ధం చేసేలా అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు బాధ్యతాయుతమైన చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేల సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు అనంతరం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని గృహనిర్మాణ శాఖ, సచివాలయ ఇంజనీరింగ్ అధికారులు సిబ్బందితో దెందులూరు ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ హౌసింగ్ లోన్స్ ప్రక్రియ నవంబర్ 30వ తేదీతో ముగియనుండడంతో నియోజకవర్గ పరిధిలోని పెదవేగి ,పెదపాడు, దెందులూరు, ఏలూరు రూరల్ మండలాలలోని అర్హులైన పేదలను గుర్తించి వారికి ప్రభుత్వం అందించే లబ్ధి చేకూరేలా స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు అధికారులు సిబ్బంది చొరవ చూపాలని, అదే సమయంలో ఎటువంటి విమర్శలకు, అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని ఎంపిక ప్రక్రియలో ఏదైనా అవకతవకలు పాల్పడినట్లు తెలిస్తే వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయాల ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ఆల్టర్ నేటివ్ మెడిసిన్లో సునీత సారికికి డాక్టరేట్

విశాఖపట్నం, నవంబర్ 29 (తెలుగుప్రభ): మానవాళికి అత్యంత సురక్షితమైన ఆల్టర్ నేటివ్ మెడిసిన్లో డాక్టర్ సునీత సారికి నార్త్ అమెరికాలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన మెడిసినా ఆల్టర్నేటివా అజ్టెకా యూనివర్సిటీ నుంచి అత్యున్నత డాక్టరేట్ పట్టా పొందారు. మానవులను వేధిస్తున్న ప్రమాదకరమైన బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధిపై ఆల్టర్ నేటివ్ మెడిసిన్ తో తాను చేసిన పరిశోధనలకు గాను ఈ డాక్టరేట్ ను తనకు ప్రధానం చేశారన్నారు. ఆమె శనివారం మీడియాతో మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మానవాళికి వస్తున్న అతి ప్రమాదకరమైన వ్యాధులకు వాడుతున్న పలు ఆధునిక ఔషధాల వల్ల ఆయా వ్యాధులు తగ్గుతున్నప్పటికీ, తరువాత మరికొన్ని ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. వీటిని సమర్ధ వంతంగా నిరోధించేందుకు ఆక్యుపంచర్, ఆక్యుప్రెజర్, హిజామా తదితర 52 రకాల సురక్షితమైన ఆల్టర్ నేటివ్ థెరపీస్ ను తాను నిర్వహిస్తా న్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ వైద్య సదస్సులో తాను పాల్గొని పలు పరిశోధనా పత్రాలను సమర్పించా న్నారు. సన్నో గ్లోబల్ ఫెడరేషన్ వారు సన్నో సపోర్టివ్ ఫెలోషిప్ ను తనకు ఇచ్చి గౌరవించా రన్నారు. ట్రెడిషనల్ మెడిసిన్ లో డాక్టర్ అఫ్ ఫిలాసఫీ పొందానన్నారు. సన్నో ఇంటర్నేషనల్ లైఫ్ ఫెలో షిప్ అవార్డ్ –2025 వచ్చిందన్నారు. ఆంధ్రా తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఐదుగురు పాల్గొనగా వారిలో మన రాష్ట్రంలోని విశాఖ పట్నం నుంచి నేను మాత్రమే పాల్గొన్నా న్నారు. ది ఓపెన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఫర్ కాంప్లిమెంటరీ మెడిసిన్స్ విభాగంలో కూడా పలు అవార్డులు రావడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు.

బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి,నవంబర్ 29 (తెలుగుప్రభ): బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన సాగిస్తున్నామన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర సామాజిక వర్గీయులను దొర వంశగా సంభోదించాలని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఆ సామాజిక వర్గీయులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. వాల్మీకి, వడ్డే ఓబన్న, సర్దార్ గౌతు లచ్చన్న జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించామన్నారు. శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ క్రమంలోనే దొమ్మరల ఆత్మగౌరవం పెంపొందించేలా ఆ సామాజిక వర్గీయులు దొర వంశగా పేర్కొంటూ జీవో జారీచేశామన్నారు. బీసీ భవన్ల నిర్మాణానికి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. అమరావతిలో అన్నికులాలకు భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత బడ్జెట్ లో బీసీల అభ్యున్నతి కోసం రూ.47 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే బీసీ కుల వృత్తులకు ఆర్థిక దన్ను లభించేలా ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఈ పథకం ద్వారా బీసీ కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే బీసీ అభ్యర్థులకు రెండో విడత ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ను వచ్చే నెల 14వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇలా అన్నివిధాలా బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి సవితతో దొమ్మర(దొర వంశ సామాజిక వర్గీయులు) మాట్లాడుతూ, దూషణలు, ఘర్షణల సమయంలో తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం వల్ల తమ సామాజిక వర్గీయులు ఎంతగానో కుమిలిపోయేవారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయం ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకొచ్చామన్నారు.

అధికారంలోకి రాగానే, దొమ్మరకు బదులు గౌరవప్రదంగా సంభోదించేలా జీవో తీసుకొస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, దొర వంశ(దొమ్మర)గా పేర్కొంటూ కూటమి ప్రభుత్వం జీవో తీసుకురావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి సవితను కలిసిన దొర వంశ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొర వంశ(దొమ్మర) సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడికి పరిష్కారం

అనంతగిరి, నవంబర్ 29 (తెలుగుప్రభ): జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి టీడీపీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మట్టం శ్యామ్ దండబాడు గ్రామప్రజల త్రాగు నీటి సమస్యపై పంచాయతీ సర్పంచ్ సింహాద్రి,పంచాయతీ సెక్రెటరీ షేక్ మౌలాలి తో ప్రత్యేకంగా మాట్లాడి పంచాయితీ నిధులతో ప్రత్యేకంగా మంచి నీటి కొళాయిలు మరమ్మత్తు చేసి త్రాగు నీటి అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ పంచాయితీ రాజ్ వ్యవస్థ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నేడు అనేక మారుమూల గిరిజన పల్లెల్లో కూడా సీసీ రోడ్డు,త్రాగు నీటి సౌకర్యం వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పన అంశం పై ప్రత్యేక దృష్టి పెడుతున్న విషయం తెలిసిందే అదే క్రమంలో శనివారం దండబాడు గ్రామంలో రక్షిత మంచినీరు సరఫరా కొరకు కొళాయిలు ఏర్పాటు చేసేందుకు పాల్గొనడం జరిగిందని మండల అధ్యక్షులు చిట్టం మురళి అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, సింహాద్రి, మట్టం శ్యామ్, సెక్రెటరీ షేక్ మౌలాలి కూటమి నాయకులు కార్యదర్శి రమేష్, బుజ్జిబాబు, బీమన్న, సన్యాసిరావు, సంధిఫ్, వార్డు మెంబర్ సన్యాసి ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ అర్జున్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమాచార చట్టంపై అవగాహన

ఏలూరు, నవంబర్ 29 (తెలుగుప్రభ): ఏలూరు పబ్లిక్ హెల్త్ డివిజన్ పౌర సమాచార అధికారి నేతల విజయ చంద్ర, అప్పిలేట్ అధికారి కె. ఫణి భూషణ రావు, వి.బి.వి.ఆర్. సుధాకర్, ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 20వ వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. పబ్లిక్ హెల్త్ డివిజన్, సబ్ డివిజన్ ఏలూరు ఉద్యోగులు తెలుసుకోవడం మీ హక్కు తెలియ చేయడం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో పబ్లిక్ హెల్త్ డివిజన్ కార్యాలయం నుండి ఉద్యోగులు బయలుదేరి గులాబీ తోట మీదగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

కె.విజయరత్నం నేతృత్వంలో

ఏలూరు రహదారులు, భవనముల శాఖ, ఏలూరు పౌరసమాచారం అధికారి పి.ఎస్.అనిల్ కుమార్, అప్పిలేట్ అధికారి కె.విజయరత్నం నేతృత్వంలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పించారు. ఉద్యోగులు సమాచార హక్కుట చట్టం గురుంచి తెలుసుకోవడం మీ హక్కు, చెప్పడం ప్రభుత్వం భాధ్యత అనే నినాదం తో ఏలూరు శాఖ కార్యాలయం నుండి మోర్ సూపర్ మార్కెట్, జడ్పీ మీదుగా పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ ప్రజలకు ఆర్టీఐ వారోత్సవాలు మీద మరియు ఆర్టీఐ మీద అవగాహన కల్పించారు.

రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

ఏలూరు, నవంబర్ 29 (తెలుగుప్రభ): రైతన్నలకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించడమే కాకుండా, పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి గంటల వ్యవధిలోనే ఎలాంటి మధ్యవర్తులు దళారీలు లేకుండా రైతుల ఎకౌంట్లో ధాన్యం సొమ్మును జమ చేస్తూ కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అన్నదాత సుఖీభవ రైతన్న కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో పర్యటించిన దెందులూరు ఎమ్మెల్యే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులకు కూటమి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నుంచి వచ్చిన అభినందన లేఖలను స్వయంగా రైతన్నలకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెంచలయ్యను చంపిన వారిని ఉరితీయాలి

గుంటూరు, నవంబర్ 29 (తెలుగుప్రభ):ప్రజా కళాకారుడు పెంచలయ్యను చంపిన గంజాయి బ్యాచ్ని పట్టుకుని ఉరితీయాలని సిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజు డిమాండ్ చేశారు, శనివారం స్థానిక ఆజాద్ సెంటర్ లోని ఇన్సాఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరులో గంజాయి బ్యాచ్ వీరాంగం సృష్టిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఏలూరు, నవంబర్ 29 (తెలుగుప్రభ): ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉంగుటూరు మండలం, గొల్ల గూడెం పర్యటన నేపథ్యంలో, ఏలూరు జిల్లా యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి సంయుక్తంగా పరిశీలించారు. అధికారులతో కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య మంత్రి పర్యటన మార్గంలో జిల్లా ఎస్పీ స్వయంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కీలక ప్రాంతాల అయ్యిన హెలిప్యాడ్ ప్రాంతం, లబ్ధిదారులకు పథకాలు అందించే వేదిక ప్రాంతాలు, ముఖ్యమంత్రి గారు పర్యటించనున్న నివాస గృహాల ప్రదేశాలు మరియు కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్పష్టమైన ఆదేశాలు పర్యటన లో ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగేందుకు భద్రతా ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినారు. భద్రత విషయంలో రాజీ లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా బాంబ్ డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ , స్పెషల్ పార్టీ పోలీసులతో నిరంతరం గాలింపు ప్రక్రియ (జల్లెడ) కొనసాగుతుందని, ఈ ప్రక్రియ పర్యటన పూర్తయ్యేంత వరకు నిరంతరం కొనసాగుతుందని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సుస్మిత, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, అదనపు ఎస్పీ (అడ్మిన్ ఎన్. సూర్య చంద్ర రావు, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్, నూజివీడు డిఎస్పీ కెవివిఎన్వి.ప్రసాద్, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, నిడమర్రు ఇన్స్పెక్టర్ రజినీ కుమార్, ఏఆర్ ఆర్ఐ సతీష్ సహా పలువురు పోలీసు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచే పార్టీ బలోపేతానికి

కాంగ్రెస్ సమాయత్తం కావాలి

ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి సుశాంత్ మిశ్రా

పాయకరావుపేట, నవంబర్ 29 (తెలుగుప్రభ) :గ్రామ స్థాయి నుంచేపార్టీ బలోపేతానికి కాంగ్రెస్ క్యాడర్ సమాయత్తం కావాలని ఏఐసిసి సంయుక్త కార్యదర్శి సుశాంత్ మిశ్రా పిలుపు నిచ్చారు. అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకానికి సంబంధించి పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేటనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి ఆధ్వర్యంలోపట్టణంలో గల లింగాల కాలనీలోని ఆయన స్వగృహం వద్దశనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఐసిసి సంయుక్త కార్యదర్శిసుశాంత్ మిశ్రా మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఎంపీ రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఇందులో భాగంగానే ఆయన దేశ వ్యాప్తంగా నిర్వహించిన జోడో యాత్ర ద్వారా ప్రజా సమస్యలపై పోరుబాట చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.దొంగ ఓట్లతో మోడీ ప్రభుత్వం కేంద్రంలో అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.ఓటు చోరీపై జాతీయ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాజీలేని పోరాటం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విధిగా కృషి చేయాలనిఏఐసిసి సంయుక్త కార్యదర్శిసుశాంత్ మిశ్రా పిలుపునిచ్చారు. పాయకరావుపేటనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోపీసీసీ ప్రధాన కార్యదర్శి మేడా సురేష్,కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న,రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి గోవిందు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ఎస్ వి సత్యనారాయణ, కార్యదర్శి పోలవరపు అప్పలరాజు,జిల్లా ఓబీసీ అధ్యక్షులు బొంతు రమణ,రీచర్చ్ కో ఆర్డినేటర్ భాను మూర్తి యాదవ్,పాయకరావుపేట, నక్కపల్లి,కోటవురట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోర్త సింహాచలం,ప్రగడ చక్రధర్,నడిమిల్లి నూకరాజు,మండల కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ కక్కల నూకరాజు,వైస్ చైర్మన్ జగన్నాథం సహా ఆపార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భార్యపై భర్త హత్యాయత్నం

విశాఖపట్నం, నవంబర్ 29 (తెలుగు ప్రభ): కట్టుకున్న భార్యపైనే ఆమె భర్త హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ దారుణ సంఘటన విశాఖలోని మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఆ ప్రాంతానికి చెందిన నిర్దన దాడి బాబు తన భార్య జ్యోతి (33)ని అక్కడి అంబికా స్వీట్ షాప్ లో ఇటీవల పనికి కుదిర్చాడు. అయితే అంతకంతకూ ఆమెపై అనుమానం పెంచుకుంటూ వచ్చాడు. శనివారం రాత్రి శ్రీను ఆ దుకాణానికి వెళ్లి భార్యను బయటకు పిలిచాడు. అంతలోనే జ్యోతిపై కత్తి దూశాడు. అనంతరం అక్కడినుంచి పరారైపోయాడు. ఈ హఠాత్ పరిణామానికి ఆమె బెంబేలెత్తిపోయింది. ఈ సంఘటనలో ఆమె మెడపై తీవ్ర గాయం కావడంతో, స్థానికులు, కుటుంబసభ్యులు అప్రమత్తమై సమీపంలోని సెయింట్ ఆన్స్ ఆస్పత్రికి జ్యోతిని తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. భార్యపై అనుమానం పెంచుకునే దాడిబాబు ఇలా చేశాడని ప్రాథమికంగా తేల్చారు.

దివ్యాంగుల హక్కుల చట్టంపై అవగాహన

ఏలూరు, నవంబర్ 29 (తెలుగుప్రభ): ఉమా ఎడ్యుకేషన్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శనివారం ఎం.ఈ.ఓ. ఆఫీస్ ఏలూరు నందు జరుగుతున్న టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ''2016 దివ్యాంగుల హక్కుల చట్టం'' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు అల్లూరి రవి ప్రకాష్ మరియు వి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ ''వైకల్య నివారణ కొరకు ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైకల్యం ముందుగా గుర్తించడం, వైకల్యం వచ్చిన తర్వాత దానిని ఏ విదంగా ఎదురుకోవాలి అనే విషయాలను తెలుపుతూ "దగ్గరి రక్త సంబంధీకులతో వివాహం జరుపవద్దు అని, అలాగే 18 సంవత్సరాల లోపు బాల్య వివాహాలు, గర్భధారణ వద్దు'' అని తెలియచేసారు.''2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులు 21 రకాలుగా గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం దివ్యాంగులకు అందించే హక్కులను'' వివరించారు. అనంతరం సంస్థ

కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ''దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులను కల్పించిందని, వాటిని తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని, డి.డి.ఆర్.సి.కేంద్రం ద్వార క్యాంపులు నిర్వహించి దివ్యాంగుల గుర్తింపునకు సర్వేలు చేయటం, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు ఫిజియోథెరపీ , ఆడియోలాజి, సైకలాజి సేవలు ఉచితంగా అందిస్తామని'' తెలియచేసారు. మరింత సమాచారం కొరకు 08812 249297, 7386565469 నెంబర్కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ పి. కమలహాసన్, ఎం.వహీదా బేగం మరియు హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు.

Mahindra FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్: గేట్‌వే బిల్డింగ్, అపోలో బందర్, ముంబయి-400001.
కార్పొరేట్ ఆఫీస్: బి వింగ్, 3వ అంతస్తు, అగస్య కార్పొరేట్ పార్క్, పిరమల్ అమిటి బిల్డింగ్, కామని జంక్షన్, కుర్లా, వెస్ట్ ముంబయి-400070.

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన (నిబంధన 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ("రూల్స్")లోని రూల్ 8(6)తో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI చట్టం") క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటర్/NBFC")కు తనఖా పెట్టిన/చార్జ్‌చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులు (ఉమ్మడిగా "ఆస్తి"గా రెఫర్ చేయబడుతుంది). దిగువ తెలిపిన విధంగా నిబంధనలతో చదవబడే SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద బ్యాంకు అధీకృత అధికారి స్వాధీనము చేసుకున్నారని అని దిగువ ఇ-వేలం షెడ్యూల్ ప్రకారం విక్రయ కోరుతూ నిబంధనలలోని నిబంధన 8 మరియు 9 క్రింద బ్యాంకు బకాయిలు + దిగువ తెలిపిన విధంగా వడ్డీ రాబట్టుకోవడానికి ఈ తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "అక్కడ ఏముందో అది", "అక్కడ ఏమున్న సరే" మరియు "ఎటువంటి బాధ్యత లేని పద్ధతి" మీద విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత, గ్యారంటార్(లు) మరియు తనఖాపెట్టినవ్యక్తి(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పార్టీలు, బకాయి మొత్తం మరియు ఆస్తి సంక్షిప్త వివరణ

రుణగ్రహీత & తనఖాపెట్టిన వ్యక్తి (లు) పేరు	డిమాండ్ మొత్తం, డిమాండ్ ప్రకటన తేది & స్వాధీనత ప్రకటన తేది	ఆస్తి భౌతిక తేది మరియు సమయం	డాక్యుమెంట్(లు)తో పాటు బిడ్డు స్వీకరణకు ఆఖరి తేది	ఇ-వేలం తేది & సమయం	ఆర్‌పి, బయానా & బిఐఎ	అధీకృత అధికారి పేరు, సంప్రదించు నెం. & ఇమెయిల్ ఐడి
1. మెస్సర్స్ లక్